REG. No.M.2185 REG. No.N.45

The First Teulgu Bi-weekly in Andhra Desa, The only Telugu News Paper for H E H The Nizam's Dominions.

గోలకొండ పత్రిక

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపఁబడును

హైదరాబాదు—దక్కను

GOLAKONDA PATRIKA. HYDERABAD Dn

సంపుటము ౫ } ప్రమోదూతనామ సంవత్సర భాద్రపద బ॥ ౨ బుధవారము **10—9—30** { సంచిక ౩౪

Brake Pills Chicacole city

బ్రేక్ పిల్సు

ముసలివాండ్రను యౌవన వంతులుగా జేయును

పలుచబడిన వీర్యమును గట్టి పరచును. ఎక్కువ నేపు బలమును కలుగజేసి సంసార సౌఖ్యమునకు అవకాశ మిచ్చును. [illegible] తేజస్సు కలుగ జేయును. ఎటువంటి సుఖ సంబంధమైన జాడ్యములైనను [illegible] ఒక గంటలో వీని అద్భుత [illegible] భోగశక్తి [illegible] ఆనందము కలుగ జేసి స్త్రీపురుషులను తనివినొందించును. [illegible] గంధాదులు కలియలేదు.

౨౦ మాత్రలు గల సీసా రూపాయిలు [illegible] మాత్రలు [illegible]

వశీకర లేహ్యము

వీర్యమును గట్టిపరచును [illegible] శక్తి నిచ్చును. సంభోగమునకు కొంత [illegible] శుద్ధపరచును. [illegible] వాండ్లకు సంతానము కలిగించును స్త్రీ పురుషులకు ఆనందము [illegible] జేయును. [illegible] వారికి డబ్బు వాపసు అంపెదము. [illegible] ౩ మాత్రమే [illegible] ఆశ్రమం. చికాకోల్ సిటీ గంజాం జిల్లా.

సిలుకువంటి మజిలీసులు

[illegible] దొరలు ప్రీతిగా వాడెదరు. [illegible] తెల్ల [illegible] ఆరు కమీజులు [illegible] అంగవస్త్రములు. [illegible] పట్టు కమీజులు 3 [illegible] అంపిన కొలత ప్రకారము [illegible] మర్చినచో [illegible] గుప్తా [illegible] కో. చికాకోల్ సిటీ గంజాం జిల్లా

కలరా కలరా

నలునైపుల కలరా వ్యాపించినది, కాని పరమేశ్వరుని కృపవలన

జిందా తిలస్మాత్

దానితో నెట్లు పోటీ చేయుచున్నదో చూడుడు

పద్మాజీ పిస్తంజీ ముఖ్తారులగు రహీంఖాన్ సా॥ మాకిట్లు వ్రాయుచున్నారు:—

అబ్దుల్ కరీం సా॥ వర్తకులును, భూపాల్ కంపెని క్లర్కు లగు సోవారు గారికిని అకస్మాత్ కలరా సోకను వీరుతమ ప్రాణములపై ఆశవదలుకొనిరి కాని కరామతుల్లా హుసేన్ సా॥ వర్తకులు మున్నగువారు ఔషధమును క్రమముగ నుపయోగించిరి అందుచే వారు ఆరోగ్యమును బొందిరి

దీనినిబట్టి మేము విన్నవించునదేమన అంటువ్యాధులగు కలరా ప్లేగు సంభవించినపుడు జిందాతిలస్మాత్ యొక్క ఒక చుక్క మొదలుకొని అయిదుచుక్కలవరకు వారివారి వయస్సును బట్టి త్రాగినను ఇచ్చినను ఈ వ్యాధి అంటదని తెలుపు చున్నాము టెలిఫోన్ ౭౦౨.

కార్ఖాన జిందా తిలస్మాత్

Zinda Tilasmath

కాచిగూడ, హైద్రాబాదు (దక్కన్)

స్థాపితము 1923

ఆంధ్రా బ్యాంక్ లిమిటెడ్

హెడ్ ఆఫీసు మచిలీపట్టణము బ్రాంచి కాకినాడ

నెం 877 రెసిడెన్సిరోడ్డులో కొలది దినములలో బ్రాంచి నొకదానిని స్థాపించుచున్నారు. అన్ని విధములైన బ్యాంకు వ్యవహారములు జరుప బడును.

కరెంటు ఎకౌంట్లు: రూ. 100. అంతకుపై మొత్తములతోను తెరువ వచ్చును. జనవరినుండి జూన్ వరకూ సం॥ నకు రూ. 2½%, జూలైనుండి డిశెంబరు వరకూ సం॥ నకు 2% చొప్పునను, నెలసరి కనీసపు నిలువ మొత్తములపై వడ్డీయివ్వ బడును. హాలీ ఎకౌంట్లు మీద జూలైనుండి డిశెంబరుతో అంత్యమగు ఆరు నెలలకూ వడ్డీ ఇవ్వబడదు.

సేవింగ్సు బ్యాంకు ఎకౌంట్లు: రూ. 5 తో తెరువవచ్చును. కల్దారు ఎకౌంట్లపై నూటికి సం॥ నకు 4½, హాలీ ఎకౌంట్లుపై నూటికి సం॥ నకు రూ. 4 చొప్పునను, ప్రతినెల 6 వ తేదీ మొదలు మాసాంతములోగా, రూ. 3000 లకు మించక నిలువయుండు కనీసపు మొత్తములపై వడ్డీ ఇవ్వబడును.

ఫిక్సెడ్ డిపాజిట్లు రూ 5000 వరకూ ఒక సంవత్సరమునకు 4½% ఇవ్వబడును. ఇంతకు మించిన మొత్తములకు గాని సంవత్సరముకన్న ఎక్కువ కాలము నిలువ యుంచబడు మొత్తములకు గాని ఇవ్వబడు రేట్లు వివరము, బ్యాంకునందు తెలుసుకొనవచ్చును

బ్యాంకు ఆదివారము తప్ప ప్రతిదినము 9 గంటలు మొదలు 3 గంటలు } వరకు తెరచి
శనివారము 9 గంటలు మొదలు 1 గంట } యుండును.

డి. యస్. శాస్త్రి ఎం. ఏ. సక్స్. ఏ. ఐ. బి. సెక్రెటరీ } రావుబహద్దూరు శిడింబి హనుమంతరావు పంతులు బి. ఏ, బి. యల్., మేనేజింగు డైరెక్టరు.

ఇతర వివరములకు: ఏజంటు ఆంధ్ర బ్యాంకు లిమిటెడ్, హైదరాబాదు (దక్కన్)

భవానికంపెని నల్లగొండ

దాసబోధ వేదాంత గ్రంథము	రు ౪ ౯ ౦
జీవబ్రహ్మైక్య వేదాంత రహస్యము	౩ ౧౨ ౦
ఆత్మకథ మహాత్మగాంధిగారి జీవితము	౧ ౨ ౦
ఈశ్వర రహస్యసారము ప్రతివారు చూడదగినది	౧ ౦ ౦
సత్యార్థప్రకాశము ౧౧ సముల్లాసము	౦ ౯ ౦
సత్యార్థప్రకాశము ౧౩ సముల్లాసము	౦ ౪ ౦
సంస్కారవిధి ఆంధ్ర తాత్పర్యము	౧ ౪ ౦
వైదికసంధ్యావందనము	౦ ౧ ౦
[illegible] తంత్రము	౨ ౯ ౦
రతిరహస్యము	౧ ౪ ౦
బాలబోధిని సంస్కృత శిక్ష తెల్గు ౩ భా,	౨ ౯ ౦
శబ్ద రత్నాకరము ఆంధ్ర నిఘంటువు	రు ౧౨ ౦ ౦
శ్రీమహా భక్తవిజయము [illegible]	౫ ౦ ౦

ఇవిగాకను సంస్కృతాంధ్ర గ్రంథము లనేక వాపిస్ [illegible] గ్రంథములేకాని, ప్రతియొక్క సామానునకు మాకు వ్రాయుడు. [illegible] సప్లయి చేయుదుము వి. పి. గా బడయగోరువారు సగము పైకము ముందుగా మనియార్డరు ద్వారపంపి ఆర్డరునకు వ్రాయుడు ఇంగ్లీషు ఉర్దు మ్యాపులు పుస్తకములు [illegible] మాకే వ్రాయుడు,

భవాని అండుకో నల్లగొండ నైజాం

మానగర చందాదారులకు

హైద్రాబాదు, సికిందాబాదు చందాదారులు ఇంతవరకు బాకీయున్న చందాలు చెల్లించలేదు. కాన బాకీయున్న చందా ధనము మా యుద్యోగికే కాని, మా కార్యాలయమునందే కాని వారమురోజులలో చెల్లించ ప్రార్థితులు.

మేనేజరు

రాత్రింబగలు మోటారు టాక్సీలు లభించును.

కరీం మోటారు టాక్సీ

[illegible] హైద్రాబాదు దక్కన్

గ్రామ సమాచారములు

పాల్వంచ సంస్థానము

(స్వకీయ విలేఖరి)

బూర్గుంపహాడు

ఇచ్చట ఖాల్సా తహశీలు కచ్చేరి ఈమధ్య ఇంతకుముందు గాను కట్టబడిన నూతన బిల్డింగులోకి మార్చబడినది. ఈ సందర్భమున స్థానికోద్యోగులచే టీపార్టీ చేయబడినది. సంస్థాన ఖాజను పాటు గాను ప్రభుత్వమువారిని ప్లానింపుము మాట్లాడిరి. ట్రావెలర్సు బంగళా కూడ తయారైనది. ఇతర ఆఫీసులు కూడ త్వరలో నిర్మింపబడునని తెలియుచున్నది.

సంస్థాన తహశీలుదారుగారు ఒకరోజు రకముల వసూలు నిమిత్తము పాల్వంచ శంకరగిరి పట్టీలందు దౌరా చేయుచున్నారు.

జనాభా లెక్క

సంస్థానములో ఖానేషుమారి తయారగుచున్నది. మస్తుంతజర్ గారి వసింహులు ... వసించువారిలో లు నియమింపబడినారు. ఉద్యోగస్థులు చురుకుగా పనిచేయుచున్నారు.

లోకల్ ఫండు పాఠశాలలు

ఇటీవల నూతనముగా దుర్గంకోట నగరంగూడెము లలో పాఠశాలలు స్థాపింపనున్నట్లు తెలియుచున్నది. ఇట్లు ప్రభువులు ప్రజల విద్యాభివృద్ధికి తోడ్పడుచుండుట ఎంతయు శ్లాఘనీయము. దినదినాభివృద్ధి చెందుచున్న విద్యార్థుల సంఖ్య హెచ్చుగనున్న ... పాఠశాలయందు ... వచ్చిన దొకరి యుపాధ్యాయుని నియమించినచో ఈ పాఠశాల మిగత పాఠశాలల కాదర్శప్రాయమై విద్యాభివృద్ధిని గాంచగలదు.

కుక్కునూరు

ఇచ్చట శ్రీకృష్ణజయంతి ఉట్లకొట్టుట, వసంతోత్సవము పురాణ కాలక్షేపము ఫలహారాదులతో ఉత్సాహముగ జరుపబడినది.

పోస్టాఫీసు

చిరకాలము క్రిందట ఇచ్చట వారమ్మునకొనిన మహాజను నేటికి రెండుసార్లు కోరావయి జరుగుచున్నది. ప్రజలు కొంత సొమ్ము చెల్లించినచో, బ్రాంచాఫీసు పెట్టెదరట. కాని ప్రజలిప్పటికైన గ్రహించలేరు. ప్రజా సౌకర్యమును గమనించి తపాలశాఖవారు బ్రాంచిని తెరిచినచో తగిన ఆదాయము చేకూరకపోదు. పర్యవసానమేమి జరుగునో చూడవలసియున్నది.

దేశోద్ధారక ఆంధ్రభాషా నిలయము

ఈ నిలయమునకు సంస్థాపకులు విద్యార్థులతో యథావిధిగ విశ్వేశ్వరస్వామి గారింటిపై సాయంకాలము ... సభ ఏర్పాటు చేయబడెను. బ్ర|| శ్రీ|| ... సుబ్బారావు గారు ... కాలక్షేపము మొనరించిరి. ... గ్రంథాలయ ప్రస్తుత స్థితిగతులను గూర్చియు, ... గురించియు, ఉపన్యసించిరి. ... ఫలహారాదులతో సభ ముగింపబడెను.

లోకల్ ఫండు స్కూలు

ఇచ్చట స్కూలు మాస్టరుగారు విద్యార్థులను దసరా నాటికి స్పోర్ట్సును ... చేయుచున్నారు. ... విద్యార్థుల శరీర వ్యాయామాభివృద్ధికిని ... ప్రయోజనకరము. ... లోకల్ ఫండు ... జరుగనున్నది.

పరశురామ ప్రీతి

కుక్కునూరు గ్రామమునందున్న స్వామివారి ... పరశురామప్రీతి యైనది ... కొంత ధాన్యము కూడ కాలినది.

నల్లగొండ

[స్వకీయ విలేఖరి]

కాలస్థితి

ఇంతవరకు వర్షములు బాగుగ పడలేదు. పశువులకు మేత దొరకుటలేదు.

దొంగతనములు

ఖాజీపల్లె గ్రామ యింట్లో దొంగలు చొరబడి కొన్ని వారికేమియు చిక్కలేదు. మరల గుడెపాడెము రాత్రి పెద్దోజీగారి యింట్లో దూరిరి. రు 200 విలువగల సామాను చిక్కినట్లు తెలియుచున్నది. ఓరుగంటి మల్లయ్యగారి ... సామాను చిక్కించిరి.

బాసర

[స్వకీయ విలేఖరి]

కాలస్థితి

వ్యవసాయికులు మారంభించినప్పటికీ ప్రతిదినము కొంత వర్షము పడుచున్నది. ... వచ్చినవి.

కలరా

ఈ వ్యాధి వర్షములు పడినప్పటినుండి తగ్గుచున్నది.

గణపతి

ఈ యుత్సవము 22 సెప్టెంబరు రోజున చేయబడెను. చుట్టుపట్ల గ్రామములనుండి జనులు వచ్చిరి. పోలీసువారు తగిన ఏర్పాట్లు చేసిరి. బీదలకు అన్నదానము చేయబడెను.

విస్నూరు

(ఒక విలేఖరి)

కాలస్థితి

ఈ గ్రామము జనగామ తాలూకాలో ఉన్నది. పునర్వసు కార్తినుండి ఇంతవరకు వర్షములేదు. పశువులకు మేతలేదు, చేలు ఎండిపోయినవి.

ఆత్మహత్యలు

ఒకరైతు భార్యతో పడలేక ... బావిలో పడి చచ్చెను, ఇదే కారణమున నొక మేదరవాడు కూడ చనిపోయెను.

సంతర్పణ

మాగ్రామము ... దొరవారికి పుత్రుడు కలిగినందున బ్రాహ్మణ సంతర్పణ చేసిరి.

పోలీసువారు

వినయమాత్రము పోలీసువారు లేరు. ఇంతవరకు దొంగలు పట్టుబడలేదు. జిల్లా సూపరింటెండెంటు సా|| ... గిరిలో నివసించుచున్నారు. జిల్లా ప్రధాన స్థలమునందే ఇట్లు దొంగతనములు జరుగుచుండుటచే పోలీసువారు తమ కర్తవ్యము బాగుగ నిర్వహించుచుండుట లేదేమోయని సంశయము కలుగుచున్నది. ప్రజలు మాత్రము ... ప్రధానముగానుండిన ఇట్టి జరుగుచుండెడివని అభిప్రాయ పడుచున్నారు.

నిజాముపేట

(ఒక విలేఖరి)

కాలస్థితి

వర్షము బాగుగ కురియలేదు. చేలు ఎండిపోవుచున్నవి.

కలరా

ఈ గ్రామములో కలరా ప్రారంభమయి సుమారు పది రోజులయ్యెను. కొందరు చనిపోయిరి. ఇప్పుడు ... తగ్గుముఖమునకు వచ్చినది.

భజన మండలి

ఇచ్చట నొక భజనమండలి స్థాపింపబడెను. ... సాయంత్రము ... భజన చేయుచున్నారు.

అడ్డగుడూరు

(ఒక విలేఖరి)

కాలస్థితి

ఈ గ్రామము భువనగిరి తాలూకాలో చేరినది. పుష్యమి కార్తెలు నుండి ఇంతవరకు వర్షములు పడలేదు. పునాస పైరులు పూర్తిగా ఎండిపోవుచున్నవి. వరి పైరులకు ... రైతులు ... అప్పుడప్పుడు ... అధికముగా నున్నది. పేదవారు ... పశువులకు మేతలేక ... పశువ్యాధి వ్యాపించి పశువులు చనిపోవుచున్నవి.

పాఠశాల

ఈ గ్రామమున ప్రాథమిక పాఠశాల కలదు. అందు ఇద్దరు ఉపాధ్యాయులుండిరి. ఈ పాఠశాలయందు సుమారు 80 బాలురు చదువుచున్నారు. ఇచ్చటి ఉపాధ్యాయులు యిద్దరు మహమ్మదీయులే. గ్రామమునందు హిందువుల సంఖ్య అధికముగా నున్నది. చాలమంది మతవిద్య నేర్చుటకు ఎక్కువ అభిలాష గలవారై యున్నారు. ప్రభుత్వమువారు హిందూ ఉపాధ్యాయుని పంపెదరు గాక.

ఆంధ్రులకొక యున్నత పాఠశాల యావశ్యకత

(పుల్లమరాజు వేంకటేశ్వరరావుగారు)

శ్రీ శ్రీకర భాద్రపద శు॥ ౧౧ నాటి గోలకొండ పత్రికలో మ॥ రా॥ సురవరము ప్రతాపరెడ్డిగారు వ్రాయించిన వ్యాసము యమూల్యమైనది. ఆంధ్రులనిజమైన యభివృద్ధి దోడ్పడి వారిస్వార్థిత్వమును ప్రకాశింప చేయుటకు ఆంధ్రయున్నత పాఠశాలయొక్క స్థాపనయే ముఖ్యసాధనము.

ప్రస్తుతము ఆంధ్రజనసంఘములు గ్రంథాలయములు యోధవసంఘము పద్మశాలీయసభ మొదలైన యితరాంధ్ర సంఘములు మొత్తముమీద యాంధ్రులలో కొంత సంచలనము గలుగజేసినప్పటికి, తృప్తికరముగ పనిచేయుట లేదు. నగరాంతర్గతములో మూగియున్నవి. గ్రంథాలయముల తలుపు బ తెరచి బల్లలపై పత్రికలు వీరవాలలో పుస్తకములు పెట్టియుంచుటేగాని యధిక సంఖ్యాకులు గమనయాంధ్రయువకులు వీనిని పఠించుట లేదు. రెసిడెన్సీబజారులో యున్న ఉచిత వాచనాలయములో మన మహారాష్ట్రయువకులు ప్రతిసాయంకాలమును గుమిగూడియుందురు. సాయంత్రము ప్రాంతములకు వెళ్ళియే మైదానములో జూచినను మహారాష్ట్రబాలురు క్రికెట్ ఫుట్బాల్లో యాడుచుందురు. ఈ స్థలములలో ఆంధ్రబాలురరారు. మహారాష్ట్ర సోదరుల సభ లెక్కడే జరగని! నియమితకాలమువరకు ప్రేక్షకులచే సభలు నిండిపోవును! ఆంధ్రసభలన్నియు నొకగంట – గంటన్నర కాలము నియమితకాలము తరువాత వేచియుండవలసినదే! అప్పటికి ప్రేక్షకులసంఖ్య తృప్తికరముగా నుండదు, మన ఆంధ్రులలోయెందరు ఎల్.ఎల్.బి.లు గలరు? ఎందరు ఎం.బి.బి.ఎస్. పరీక్షను ప్యాసుచేసిరి? ఎందరు యింజినీర్లున్నారు? నిన్న మొన్న ఉస్మానియా విశ్వవిద్యాలయపు ఎల్.ఎల్.బి.లు పలుగురయిదుగురు బయలుదేరిరి కాని ఇంజినీర్లు డాక్టర్లు మచ్చునకైనా గనపడరు, ఇక మన యాంధ్రభాషాపజ్ఞానము? అది "రాజీమీజబాన్" కాదు. దానిలో తకురీరు చేయవచ్చునా? సరే – రాసినా సరే? బహార్ హాల్ యెటువంటిభాష అయితేం, ఉర్దూలో జవాబు చేస్తేచాలు ఇది నిజముగా మనయాంధ్రభాషాపజ్ఞానము, ఇది పాఠశాలలు కళాశాలలు, గ్రంథాలయాలు, నాయకులు గల హైదరాబాదులోయుండు యాంధ్రుల దుర్గతి ఇక జిల్లాల మాటెత్తుట నవసరము.

ఈ పరిస్థితులను పరిష్కరించవలయునన్న యాంధ్రుల నీదుర్గతినుండి తప్పింపవలెనన్న యొక విజ్ఞానవర్ధినిని స్థాపించుట యత్యవసరము. ఇటువంటి యున్నత పాఠశాలయే యాంధ్రులలో జీవకళను బోయజాలును, ఇతర సంస్థలు సంఘములు కార్యదీక్షాతత్పరులకు కార్యసాధకములుగాని కార్యసాధనకు గావలసిన విజ్ఞానము – దేశాభిమానము – త్యాగశీలతనిచ్చునవిగావు. దేశసేవాసాధనమునకు జాతీయ విద్యాసంస్థలు ముఖ్యసాధనములు. ఆంధ్రబాలుర తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాలకు బంపవలసి వచ్చినప్పుడు బహుప్రయాసముల పాలగుచున్నారు. ఎటుచూచినను వారికి తమ పిల్లలకు దగిన పాఠశాల గనబడదు. ఆలిప్పుచే అతోక్రీకారము జేయుటకు కొందరిష్టపడుటలేదు. ఇట్టి లోటును చక్కగా గుర్తించి యాంధ్రులకొక యున్నత పాఠశాల యత్యవసరమని వ్రాసి యాంధ్రులను మేల్కొలిపినట్టి చిరకృషులును మ. రా. సురవరం ప్రతాపరెడ్డి బి. ఏ. ఎల్. ఎల్. బి.గారును యాంధ్రుల కృతజ్ఞతకు పాత్రులైయున్నారు.

ఆంధ్రులలో పెక్కురు సంస్థానాధీశ్వరులు గలరు. దేశముఖులు – దేశపాండ్యాలు – సాహుకారులు – ధనికులైనటువంటి గుత్తేదారులు గలరు. ధనముగూడా కావలసినంత కలదు. గద్వాల వనపర్తి సంస్థానాధీశులు ప్రతిసంవత్సరము వేలకొలదిరూపాయల సంభావనలిచ్చి పండితులను సత్కరించుచున్నారు. దోమకొండరాజాగారు విద్యాప్రియులు – గ్రంథకర్తలు. మ. రా. పింగిళి వెంకట్రామారెడ్డిగారు గొప్ప జమీందారులు ధనసంపన్నులు ఇటువంటి సంస్థానాధీశులు – ధనికులుండ ఇట్టి యాంధ్రులకొకయున్నత పాఠశాల[కొఱత]గాను? మైనకేసిలోటునుబోగొట్టి సార్థకముగా నేరదు. వివేకవర్ధని పాఠశాల మహారాష్ట్రులలో విద్యను – ఉత్సాహమును – ఐకమత్యమును పెంపొందించి జీవకళను పోయుచున్నది. గనుకనే ఆ సభలలోగాని ప్రస్తుతకాలము ఉత్సవములలోగాని లేక క్రీడారంగములందుగాని వారి ఐక్యము ప్రకాశించుచున్నది. ఒక వివేకవర్ధినియేగాదు గుల్బర్గాలో నూతనవిద్యాలయము మహారాష్ట్రకర్నాటక పుత్రులలో నవీన జాతీయ భావములను నాటుచున్నది. గ్రామాయమారుజిల్లా – కుకునూరులో నొక జాతీయ పాఠశాలను నెలకొల్పి రాఘవేంద్రరావు బి.ఏ. గారు సుమారు ౩౦౦ విద్యార్థులకు మాతృభాషలో విద్యను గరపుచున్నారు. మనసోదరులట్టి కృషి సలుపుచుండ ఇరలక్షల యాంధ్రులము మన పిల్లలకు చక్కనివిద్యను బోధించుటకొక యున్నత పాఠశాలన్నా స్థాపించలేకపోవుట మన మౌఢ్యమును, నిరుత్సాహమును తెల్పుచున్నది. కావున యీ విషయములో జాగుసేయక కర్తవ్యమాలోచించుట యుక్తము.

సత్వరముగా నొక సభ గావింపవలెను. సంస్థానాధీశులు, జమీందారులు మొదలగు గొప్పవారందరు తరచుగా హైదరాబాదులోనే నివసించుచుందురు గనుక ఇట్టి సభకు వీరినందరి నాహ్వానింపవలెను. ప్రత్యేకాహ్వానములంపి బహుసంఖ్యాకులగ యాంధ్రులను సభకు రప్పింపవలెను. ఈ విషయమును చర్చించి ప్రముఖుల యభిప్రాయములను గ్రహించవలయును. ఇట్టి సభలోనే ఒక కమిటీ నేర్పరచి – దాని ద్వారా మొదట హైదరాబాదులో ప్రచారము గావించి వెంటనే డబ్బు సమకూర్చు ప్రయత్నములు చేయుట యుచితము. ఇక్కడ కొంత ప్రచారము సల్పినపిమ్మట జిల్లాలలో ప్రచారముచేసి ఊరూరు తిరిగి డబ్బు సమకూర్చుట యుక్తము. ఆంధ్రనాయకులీవిషయమున శ్రద్ధవహించి సాధ్యమైనంత త్వరగా సభను గావించి కమిటీ నేర్పాటు చేసెదరని నమ్ముచున్నాను.

జాతీయ ప్రబోధము

(ఆదిపూడి ప్రభాకరరావుగారు)

సీ. అవతారమూర్తిమ, హాత్ముండతనియాజ్ఞ
తప్పక శిరమునఁ దాల్పవలయు
దేవసన్నిభులు మోతీలాలు ప్రభృతులు
తద్వచనములెదఁ దలఁపవలయు
ప్రౌఢధీయుతులు స ర్దారుసోదరులుత
ద్ధితబోధలకు సమ్మ, తింపవలయు
సత్యాదారులు వేంక, టప్పయాదులు వారు
నడపించు మార్గాన, నడవవలయు

గీ॥ గ్రామములనుండి రుగ్విశా చములనుండి
కఠినమైనట్టి రాచరి కంబునుండి
భరతవర్షంబు గాచుకో వలయునన్న
వీరభటులార! భారత శూరులార!!

సీ. దేశమా! విమలభూ మీశులచేఁబడి
ప్రభ్రష్ట లక్ష్మివై పరగుచుంట
ప్రజలా! నిరంకుశ రాజశాసనలకుఁ
దలలొగ్గి యస్వతం త్రులయి యుంట
కాలమా! క్రూమకో గాలకుఁ బాల్పడి
విపరీత గతిఁగను పించుచుంట
స్థితిగతులా! యేమి చేయంగఁ దోఁచక
యెవరికివారు య ట్లేచ్ఛఁ జనుట

గీ. ఇట్టి తరుణంబునందు స ర్వేశ్వరుండు
చూచి మనకు మహాత్ముని శుద్ధచరితు
నతని నందఁగఁ గొనిమన మాపదబ్ధి
దాటఁగా నేలెనా ... ...

సీ. దేవుళ్ళ తీర్థసం సేవకై కేఁగినా
రచరిత్రమౌ రాముడే వాలాయములుగ
మైలుపడచ్చె బ్రాహ్మణుల కంధులకును
వారివంటినదేమి ఫలము మీకు
అస్పృశ్యతానమ స్యయది పూర్ణముగాదె
శారదాబిల్లు వి చారమదియుఁ
బిల్లల పెండ్లిండ్లు వేనవేల్వాలయించి
ముగియించి రదియును ముగిసెఁగా

గీ. ఇట్టి విషయాలతోనష్టు పెట్టకుండ
మన మహాత్ముని యుద్యోగ మునకుగం
తీర్చెదముగాక యీభావ దీక్ష నేడు
వీరభటులార! భారత శూరులార!!

సీ. వీరమాతలఁబట్టి వీధులలోఁ బెట్టి
బాధించు టదియేటి పౌరుషంబు?
సాధుసజ్జనులని స్కారణంబుగఁ జెఱ
సాలలం దిడుట్టేటి సాహసంబు?
దేశసేవకుల బంధించి ప్రేళ్ళుటఁగోళ్లు
విఱుగఁగొట్టుట యేటి బిరుదువాసి?
అన్నదమ్ముల నొక యాత్మప్రజలనొక
యెల్లరఁ జెగటార్చు టేమిపున్నె

గీ. మెట్టు తలపాగలనుగుడి కట్టులమర
గానికార్యములనుచేయఁ గడఁగినారు
ధర్మమాయిది రక్షక తతికిమీకు
వీరభటులార! భారత శూరులార!!

సీ. తళతళ మించు కత్తులు కేలనిడినార
లతివల పైని కయ్యాలకొఱకొ?
గుదికట్టలనుగీలు కొల్పినారుభుజాల
దేవభక్తులను మర్దించుకొఱకొ?
మెట్టపాగాల్పుట్టి యిడినారు శిరముల
బీదసాదల వెఱ పించుకొఱకొ?
ఇనుపసంకెళ్లు గట్లునకేలఁ గొనినారు
నిరపరాధులను బాధించుకొఱకొ?

గీ చోరచోరుల మహాదురాచారపరుల
స్వేచ్ఛ విడనాడి ప్రజలపై కత్తినారు
వలదు వలదయ్య విడుఁడిది పాపకర్మ
వీరభటులార! భారత శూరులార!!

సీ కేనెదుపొట్ట రక్షించుకోమనయన్న
దమ్ముల పైననీ దాడితగునె!
మూరెడు బట్టఁ గప్పుకొన నార్జించుకో
సోదరీమణులపై జోరవతగునె?
పైవారి మెప్పులు వడయఁగాఁ బసిపాండ్రఁ
గొరియపెట్టుదు స్కర్మతగునె?
మూన్నాళ్లముచ్చట లెన్ననిందులకుఁగా
జగకీర్తి మీరుపే క్షింపఁదగునె

గీ బీదవారము దర్పవృత్తి లేదుమాకు
దేశసేవకుఁ గడఁగి స ర్వేశుఁదలచి
పాట్లు పడెదము మమ్ము నొంపంగఁదగద
వీరభటులార! భారత శూరులార!!

సీ. మూలమూలలనుండు ముదుసళ్ల హాహాకార
వచ్చుచున్నారు సనాధులొకట
మగవాండ్రఁ జెరబెట్టి మర్యాదఁదీయఁ
జేచియున్నారు హంపీసులొకట
బాలికా బాలుర పైఁబడి యులయింపఁ
గోరుచున్నారు సర్దారులొకట
ఆబాల గోపాల మెల్లరి సేయును
న్నారుగా న్యాయాధి కారులొకట

గీ. ఉప్పుకోసము చేసిన తప్పుకొరకు
మనునప్రభ జగమెల్ల నల్లుకొనియె
క్షేమమాయిది పాశ్చాత్య సీమదొరకు
కేకవయినవారు దీనిఁ దనుకొనరాదె

గోలకొండ బుక్ డిపో

౧	రెడ్డికుల నిర్ణయచంద్రిక	౧-౮-౦
౨	సంఘోద్ధరణము	౦-౫-౦
3	పంచముల చరిత్ర	౦-౮-౦
౪	భారతీయ స్త్రీ ధర్మములు	౦-౮-౦

ఈ నాలుగు గ్రంథములు ఒకేసారి తెప్పించుకొనువారికి ౧ తిప్పన్న చరిత్రము ౨ శ్రీడి కంటి రామనరేశకవి ౩ బమ్మెర పోతనామాత్య విజయము ౪ క్షయవ్యాధి ౫ కృష్ణాలహరి మొత్తము ఒక రూపాయి పుస్తకములు బహుమానముగ నివ్వబడును. తపాల ఖర్చులు వేరు.

శోభనుకుమారి వ్యాసములు నాల్గింటి దు 3 లు.

గోలకొండ బుక్ డిపో

౮౯ ౦౯, బ్రూపుబజారు హైదరాబాదు (దక్కన్)

శ్రీ సుదర్శన హోటలు
(Sudershan Hotel)
అఫ్జల్ గంజ హైదరాబాదు

విశాలమైనగదులు, పరిశుభ్రమైన రుచికరమగు భోజనము నగరమునకు మధ్యన ఉన్నవి. కార్యాలయములు, పాఠశాలలు, మార్కెటులు బజారు మొదలగునవి అందుబాటులో గలవు. ఒకసారి దర్శించిన అన్నియు విశదము కాగలదు. ధరలు అతిచౌక. హోటలే విజయములు కనుగొనుడు

మేనేజరు

గోలకొండ పత్రిక

ఏజంట్లు

హైదరాబాదు

1	శ్రీ ఆర్. మూర్తి	గౌలిగూడ
2	నా॥ గౌరీశంకరవర్మ	రెసిడెన్సీబజారు
3	గాలిబాను బి పురోహిత్	,,
4	శ్రీ యం. మెహతా మసీదు ఎదుట	గౌలిగూడ
5	నవాసీ అంపకో నల్లగొండ	

గోలకొండ పత్రిక
బ్రూపుబజారు హైదరాబాదు దక్కన్.
సంవత్సరము చందా
రు. ౭-౦-౦
అర్థ ,, ౩-౮-౦
విడి పత్రిక ౦-౧-౬

Printed and Published by G. Ramakrishna Reddy at Golkonda Power Press. Hyderabad.